# 193. (397)

“వీరు అపోస్తలుల బోధయందును, సహవాసమందును, రొట్టె విరుచుటయందును, ప్రార్థన...... ఉండిరి” అపో.కా 2:42

పల్లవి: క్రీస్తేసు ప్రభువు తన రక్తమిచ్చి కొన్నట్టి సంఘమున
యెవరు చేరెదరో వారె ధన్యులు పరలోకమే వారిది

1. అపోస్తలుల బోధను నమ్మి స్థిరపరచ బడిన వారె
ఆత్మ శక్తితో వారు యెల్లప్పుడు సంఘములో నిలిచెదరు॥క్రీస్తేసు॥

2. పరిశుద్ధులతో సహవాసమును ఎవరు కలిగియుందురో
వారే పొందెదరు క్షేమాభివృద్ధి క్రీస్తేసు ప్రభువునందు ॥క్రీస్తేసు॥

3. ప్రభుదేహరక్తమును తినిత్రాగువారె తనయందు నిలిచెదరు
ప్రకటించెదరు ఆయన మరణ పునరుత్థానమును వారు॥క్రీస్తేసు॥

4. పట్టువదలక సంఘముతో కూడి ఎవరు ప్రార్థించెదరో
ప్రార్థన ద్వారా సాతాను క్రియలు బంధించెదరు వారె ॥క్రీస్తేసు॥

5. క్రీస్తేసు ప్రభుని రాకడ కొరకు ఎవరెదురు చూచెదరో
నిత్యానందముతో సాక్ష్యమిచ్చెదరు సర్వలోకమునందు ॥క్రీస్తేసు॥